సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
శనివారం 18 ఏప్రిల్ 2026

# పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి మీకు లేదు.

## రామచంద్ర యాదవ్ పై మండిపడ్డ...
## కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికంటి మహేష్.

ధర్మవరం ఏప్రిల్ 17 సీమ వార్త.



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను విమర్శిస్తే పబ్లిసిటీ వస్తుందని, అనుకోవడం పొరపాటేనని, అతని విమర్శించే స్థాయి మనకుందా లేదని ప్రశ్నించుకోవాలని కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ వారిపై ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బోడిగుండు రామచంద్రం యాదవ్ బీసీ లను మోసం చేస్తూ దొంగ దీక్షకు దిగి సోషియల్ మీడియాలో హంగామ చేస్తూ ఆయన వ్యక్తిగత స్వలాభ దీక్ష చేస్తుంటే కొంతమంది పక్క రాష్ట్రం బిక్షగాళ్లు ఆయన విసిరే చిల్లరకు అమ్ముడుపోయి పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగతంగా దూషిస్తే తక్కువకాలంలోనే సమాజంలో గుర్తింపు,పేరు వస్తుందని తప్పుడు విమర్శలు చేస్తున్నారనీ, ఆ కోవకు చెందినవాడే ఈ అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ అని తెలిపారు. అంబర్ పేట్ శ్రీనివాస్ కాదు ఆంబోతు శ్రీనివాస్ అని అతనికి నామకరణం చేస్తున్నామని, బోడిగుండు రామచంద్రం కి రాజకీయ బిక్ష పెట్టింది పవన్ కళ్యాణ్ అనీ అదే విధంగా 2019 పుంగనూరు జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే నీ నాయకునికి ఎన్ని ఓట్లు వచ్చాయి అదేవిదంగా నీ నాయకుడు సొంతంగా పార్టీ పెట్టుకుంటే ఎన్ని ఓట్లు వచ్చాయి విమర్శించే ముందు నీ స్థాయి స్థోమత ఆలోచించుకొని మాట్లాడాలని సూచించారు. ఇంకొక్కసారి పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగతంగా దూసిస్తే జనసేన నాయకులు, పవన్ అభిమానులు, నీ రాష్ట్రం లోకి వచ్చి నీ కథ తెలుస్తారని తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అనీ కేవలం మన రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేస్తున్నారని, ఆయన విమర్శించే స్థాయి మీకు మీ నాయకులకు లేదని తెలిపారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

## మరణించిన జర్నలిస్టులు కాలువ రమణ, రవికుమార్ కుటుంబాలకు సహాయం చేస్తాం
## వర్కింగ్ జర్నలిస్టులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ రవికాంత్ రమణ మచ్చా రామలింగారెడ్డి
## అనంత జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్.





అనంతపురం ఏప్రిల్ 17 సీమ వార్త.

వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితో ఉండడం వల్ల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా ప్రమాదకరమని జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మేలు జరుగుతుందని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయం నందు జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి సమాచార శాఖ ఏడి బాలకొండయ్య సీనియర్ జర్నలిస్టులు ఆజాద్ మారుతి షేక్ బికారి కుళాయి స్వామి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నామని అందుకే కార్యక్రమాలు నిర్వహించామని వర్కింగ్ జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా ఐ క్లినిక్ కంటి పరీక్షలు200 మందికి పైగా నిర్వహించడం జరిగిందని అన్నారు ఇటీవల మరణించిన ఆంధ్రజ్యోతి రవికుమార్ సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణ కుటుంబాలను జిల్లా కలెక్టర్ ఆదుకోవాలని వారి కుటుంబాలకు ఉద్యోగము ఇంటి పట్టా ఇల్లు ఆర్థిక సహకారం అందించాలని మచ్చా రామలింగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబాలు ఆంధ్ర జ్యోతి రవికుమార్ కాలువ రమణ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున కావాల్సిన సహకారం ఇవ్వడం జరుగుతుందని పరిశీలించి వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు జర్నలిస్టులకు - మిగతా3లో

# మహిళా బిల్లుపై హర్షం ...
# ఢిల్లీ గడ్డలో "తెలుగు" బిడ్డలు.

.....ఎంపిలతో కలసి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్,
స్పీకర్ ఓంబిర్లాతో భేటి అయిన మహిళా ప్రజా ప్రతినిధులు
....2వ రోజు ఢిల్లీలో పలువురు ఎంపీల ఇళ్లకు వెళ్లిన మహిళా ప్రజా ప్రతినిధులు
.....ఆత్మీయ పలకరింపులు.. మహిళా బిల్లుపై చర్చలతో సాగిన భేటిలు



అనంతపురం డెస్క్ ఏప్రిల్ 17 సీమ వార్త.

పార్లమెంట్ లో భారత ఉప రాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లా ను రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులు కలిశారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు పలువురు ప్రముఖులతో భేటి అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా.. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ నివాసానికి వెళ్లారు. ఏపీకి సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అల్పహార విందులో పాల్గొన్నారు. అలాగే ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో కూడా ఆమె భేటి అయ్యారు. నేతలంతా పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఆ తర్వాత పార్లమెంట్ లో లోకసభ స్పీకర్ ఓం బిర్లాను కూడా మహిళా ప్రజాప్రతినిధుల బృందం కలిశారు . కేంద్ర మంత్రి కింజరాపు రామ మోహన్ నాయుడు, ఎంపీలు దగ్గుపాటి పురందరేశ్వరి, లావు కృష్ణదేవరాయలు, సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాస్ రెడ్డి తదితర ఎంపీలతో స్పీకర్ తో భేటి అయ్యారు. మహిళా బిల్లుతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ను కూడా ఈ బృందం కలిశారు. పలువురు నాయకులతో కలిసి ఈ భేటి సాగింది. ఉపరాష్ట్రపతి ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముచ్చటించారు. మహిళా బిల్లు అమలైతే.. దేశంలో ఇది ఒక శుభపరిణామంగా నిలిచిపోతుందని.. ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# పొగాకు ఫ్యామిలీకి...
# జగన్ దీవెనలు..!!

పొగాకు వారి వివాహ మహోత్సవానికి శుభాకాంక్షలు తెలిపిన... మాజీ ముఖ్య మంత్రి.
వాల్మీకి కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పొగాకు రామచంద్ర కూతురు అల్లునికి జగన్ దీవెనలు.





పెనుగొండ ఏప్రిల్ 17 సీమ వార్త.

వాల్మీకి కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు, వైఎస్ఆర్సీపీ వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర కుమార్తె. ఉమా దివ్య శ్రీ , నరేంద్ర కుమార్ వివాహం ఫిబ్రవరి 19న, బంధు మిత్రులు నడుమ అట్టహాసంగా జరగింది.. ఈ వివాహానికి మాజీ ముఖ్య మంత్రి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమయ భావం వలన హాజరు కాలేక పోయారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుండి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ. లేక ద్వారా శుభాకాంక్షలు తెలిపారు, నూతన నూతన దంపతులు సుఖ సంతోషాలతో, అన్యోన్యంగా వారి దాంపత్య జీవితం సాగాలని ఆకాంక్షించారు. ప్రతి అడుగులోనూ పరస్పర అవగాహన, ప్రేమ, నమ్మకంతో నూతన దంపతులు అడుగులు వేయాలని, సదా ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆకాంక్షించారు. వివాహానికి రాలేకపోయినా, తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని. లేఖలో పేర్కొన్నారు, శుభాకాంక్షలు తెలిపే లేఖను శుక్రవారం జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్ చేతుల మీదగా. పార్టీ కార్యాలయం లో, వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర కు అందచేశారు.

# బోనులో చిరుత..!!

## .....అగ్రహారం సరిహద్దున బోనులో పడిన చిరుత
## -......చాకచక్యంగా వల పన్నిన కర్ణాటక అటవీశాఖ అధికారులు

అమరాపురం ఏప్రిల్ 17 సీమవార్త

మండలంలోని అగ్రహారం వద్ద చిరుత సంచారం భయాందోళనలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సమాచారాన్ని గత నెల రోజుల క్రితం ప్రభాతవార్తలో వార్త ప్రచురించడం విధితమే. ముఖ్యంగా మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామం పరిసర ప్రాంతాలతో చిరుత సంచరిస్తున్నట్లు ముఖ్యంగా అగ్రహారం గ్రామ సమీపంలో కర్ణాటక రాష్ట్రం చెల్లూరు అటవీ ప్రాంతం ఉండడం ద్వారా రైతుల ఇబ్బందులను గుర్తించిన కర్ణాటక అటవీ శాఖ అధికారులు బోనులను గత వారం రోజుల క్రితం ఏర్పాటు చేసినట్లు సరిహద్దు ప్రాంతానికి చెందిన రైతులు పేర్కొన్నారు. ఉన్నట్లుండి చిరుత శుక్రవారం తెల్లవారుజామున బోనులో చిరుత పడి ఉండడాన్ని గమనించిన రైతులు చూసి కర్ణాటక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అగ్రహారం గ్రామానికి చెందిన రైతు జంజన్న పొలం కర్ణాటక రాష్ట్ర పరిధిలో ఉన్నందున అక్కడ ఏర్పాటుచేసిన బోనులో పడినట్లు రైతులు పేర్కొన్నారు. ఏది ఏమైనా రాత్రి వేళల్లో ఈ ప్రాంతానికి చెందిన రైతులు అత్యధికంగా వ్యవసాయ బోర్ల వద్ద నీళ్లు పెట్టడానికి మరియు తోటల వద్దకు వెళ్లడానికి భయభ్రాంతులకు గురి అయ్యి రాత్రి వేళల్లో బయటికి వెళ్లడానికి కూడా జంకె పరిస్థితి నెలకొన్న సమయంలో అటవీ శాఖ అధికారుల కృషి ద్వారా చిరుతను బంధించి తీసుకెళ్లడం ద్వారా రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు



# చేతి నైపుణ్యాభివృద్ధి ఎంతో ఉపయోగం.





......వ్యర్థ పదార్థాల తో బొమ్మలు ఎలా తయారు చేయాలో తల్లి దండ్రులు కు శిక్షణ.

.... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో 9వ రోజు పోషన్ పక్వాడ ప్రోగ్రామ్స్.

గోరంట్ల ఏప్రిల్ 17 సీమ వార్త.

పోషన్ పక్వాడ 9 వ రోజు కార్యక్రమం లో భాగంగా సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశానుసారం గోరంట్ల పట్టణం లోని ఎస్ సీ కాలనీ మరియు ఎస్బీఐ కాలనీ అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పిల్లల ప్రారంభ విద్యలో టి ఎల్ ఎం యొక్క ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు వివరంగా తెలియజేయబడింది. సూపర్వైజర్ నాగరాణి సమావేశంలో మాట్లాడుతూ, పిల్లలు చిన్న వయస్సులోనే ఆటల ద్వారా నేర్చుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. అక్షరాలు, సంఖ్యలు, రంగులు, ఆకారాలు వంటి అంశాలను పిల్లలు సులభంగా అర్థం చేసుకునేందుకు టిఎల్ఎమ్ సామగ్రి ఎంతో సహాయపడుతుందని వివరించారు. అలాగే తల్లిదండ్రులు ఇంట్లో కూడా పిల్లలతో సమయం గడిపి కథలు చెప్పడం, చిత్రాలు చూపించడం, చిన్న చిన్న ఆటల ద్వారా నేర్పించడం వల్ల పిల్లల మేధస్సు, మాట్లాడే నైపుణ్యం మరియు సృజనాత్మకత పెరుగుతాయని సూచించారు. పిల్లలకు లెర్నింగ్ మెటీరియల్ ఎలా తయారు చేసుకోవాలో తల్లి దండ్రులు కు సూపర్వైజర్, కార్యకర్తలు డెమో చూపించి వారితో బొమ్మలు తయారు చేయించారు. అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఉన్న లెర్నింగ్ మెటీరియల్ ను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు చురుకుగా పాల్గొని సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలకు తాము కూడా సహకరిస్తామని తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మంజుల, లక్ష్మీనరసమ్మ ప్రీ స్కూల్ తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.. రఘు మేడ్జ్ పాఠశాల యాజమాన్యం

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 17 సీమవార్త :



రఘు మేడ్జ్ సైనిక్ పాఠశాలపై అసత్య ప్రచారాలు చేస్తే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, రఘు మేడ్జ్ పాఠశాలకు అధికారికంగా అనుమతులు ఉన్నాయని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో రఘు మేడ్జ్ పాఠశాలలపై వచ్చిన అసత్య ప్రచారాలను నమ్మవద్దని పాఠశాల యాజమాన్యం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రఘు మాట్లాడుతూ మా పాఠశాల ప్రభుత్వ అనుమతులతోనే నిర్వహిస్తున్నామని, కొన్ని విద్యార్థి సంఘాలు వారికి అనుకూలంగా మా యాజమాన్యం లేదని అందువలన మా పాఠశాలపై అసత్య ప్రచారాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు ఎవరైనా మా పాఠశాల యొక్క పూర్తి వివరాలను మమ్మల్ని అడిగి తెలుసుకుని, అధికారులను కూడా విచారించుకున్న తర్వాతే పిల్లల తల్లిదండ్రులు నమ్మాలని, మా పాఠశాల జీవోని మీరు చదివిన తర్వాతే మీ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టరీత్యా మేము చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులకు సన్మాన కార్యక్రమం




**మడకశిర ఏప్రిల్ 17 సీమ వార్త** :మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొంది ఐదు సంవత్సరాలు ప్రజా సమస్యలు మరోపక్క అభివృద్ధి పథంలో గ్రామపంచాయతీ లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మీరు చేసినటువంటి కృషి వెలకట్టలేనిది మరపురానిది కావున శనివారం ఉదయం 10 గంటలకు పట్టణం లోని హిందూపూర్ రోడ్డు నందు ఉన్న సరస్వతి విద్యా మందిరంలో సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ కళ్ళు మరి శ్రీరాములు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమన్వయకర్త ఈరలక్కప్ప , రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు మండల కన్వీనర్లు నియోజకవర్గ అనుబంధ పార్టీ అధ్యక్షులు గ్రామపంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

## పరిటాల రవి ని ఎప్పటికీ మరువలేము.

....ఢిల్లీ ఎయిర్పోర్ట్ లో కలసిన సినీనటి, మాజీ ఎంపీ జయప్రద, ఎమ్మెల్యే పరిటాల సునీత

....ఎమ్మెల్యే సునీతను అప్యాయంగా పలుకరించిన జయప్రద

....ఎంపీగా ఉన్నప్పుడు మా ప్రాంతానికి నిధులు ఇచ్చారన్న సునీత

....మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా ఆహ్వానిస్తే వస్తానన్న జయప్రద

అనంతపురం డెస్క్ ఏప్రిల్ 17 సీమ వార్త.



పరిటాల రవి లాంటి నాయకున్ని ఎప్పటికీ మరువలేమని సినీనటి, మాజీ ఎంపీ జయప్రద అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎయిర్ పోర్ట్ లో ఎమ్మెల్యే పరిటాల సునీత, జయప్రద కలిశారు. ఇద్దరు ఎంతో ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పలు అంశాల గురించి ముచ్చటించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో పరిటాల రవీంద్ర మీ ప్రాంతం అభివృద్ధికి నిధులు తీసుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తిరుమల దేవర దేవస్థానం నిర్మాణానికి నిధులు ఇచ్చానన్నారు. ఆ ప్రాంత అభివృద్ధి గురించి రవి ఎంతో తపించేవారని ఈ సందర్భంగా జయప్రద అన్నారు. అంతే కాకుండా ఆయన మహిళలంటే అమితంగా గౌరవించేవారన్నారు. ఆ రోజుల్ని తాను ఎప్పటికీ మరువలేమన్నారు. రాజకీయాల్లో ఒక ధైర్యవంతునిగా, ముక్కుసూటిగా ఉండే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో రవి కూడా ఒకరని అన్నారు. మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా.. తనను ఆహ్వానిస్తే కచ్చితంగా వస్తానన్నారు. పరిటాల కుటుంబంతో తనకున్న అనుబంధం చాలా ప్రత్యేకమని అన్నారు.

## జనగణనపై కరపత్రాలు విడుదల.

పెనుకొండ ఏప్రిల్ 17 సీమవార్త.



పట్టణంలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆర్డీఓ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జనగణన పై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఆన్లైన్ ద్వారా స్వీయ గణన నమోదు చేయుటకు ఈనెల 16 నుండి 30వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చన్నారు. 2027 జనగణన ను ప్రజలందరూ స్వీయ గణన ఈనెల 30 లోపు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలన్నారు. జనగణనను ప్రజలందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, పార్టీ నాయకులు, వార్డు ఇన్చార్జులు ,సంబంధిత సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేర్లు పాల్గొన్నారు.



## పంట పొలాల బాటలో... పాలసముద్రం టీచర్స్.



**గోరంట్ల ఏప్రిల్ 17 సీమ వార్త.**: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలసముద్రం ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుడు రెండవ రోజు ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా మరికుంటపల్లి, కావేటి నాగేపల్లి,తుంగోడు, కొలిమి పల్లి, పత్తి కుంటపల్లి గ్రామాలను సందర్శించి ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారిని చైతన్య పరుస్తూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలసముద్రం యందు చేర్చమని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం



**మడకశిర ఏప్రిల్ 17 సీమ వార్త:** నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు వేసవి కాలం లో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ఉండే బాధ్యతలు తీసుకుంటున్నాం క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు తెలిపారు. మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామం లో త్రాగునీటి సమస్య పైపు లైన్ లీకేజీల సమస్య పరిష్కారం చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని గౌడనహల్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లో నూతన విద్యుత్ లైన్ కొరకు జేసీబీ తో స్థంబాలు పాతే సందర్భంలో త్రాగు నీటి పైపు లైన్ పగిలి పోయి నీరు వృధా అవుతున్న విషయాన్నీ నిన్నటి రోజు పంచాయతీ సెక్రటరీ అశోక్ కు క్లస్టర్ కన్వీనర్ మురళి తెలియజేయడంతో స్పందించిన పంచాయతీ సెక్రటరీ పైపు లైన్ లీకేజీ కి మరమ్మత్తులు చేయించి త్రాగు నీటి లీకేజి సమస్య ను పరిష్కారం చేయడం జరిగింది అన్నారు.



## వైకాపా జిల్లా అధ్యక్షులను కలిసిన వైకాపా నాయకులు



**మడకశిర ఏప్రిల్ 17 సీమ వార్త:** నియోజకవర్గ వైకాపా నాయకులు శుక్రవారం పరిగి మండలం లో సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ శరణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ,ఎంపీటీసీ జయరామ్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, పట్టణ మహిళ అధ్యక్షురాలు అంజలి, విద్యార్థి విభాగం నాయకులు వశీంబెగ్, వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మీనారాయణ, నంజిరెడ్డి, సిద్ధేశ్ , వైఎస్ఆర్సిపి నాయకులు హాజరైనారు.

## రైతు మొక్కల సంరక్షణకు నీటి తడులు

....తలుపుల లో ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో... మొక్కలకు నీటి సరఫరా

తలపుల ఏప్రిల్ 17 సీమ వార్త



తలుపుల రైతుసంఘం ద్వారా మొక్కలు పంపిణీ చేయబడిన 30 మంది రైతులలో, 8 మంది రైతులకు నీటి వసతులు లేకపోవడంతో వారి మొక్కలు ఎండిపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను వెంటనే గుర్తించిన తలుపుల ఎఫ్ పి సి ఎల్ వ్యవస్థాపకులు, సుస్థిర వ్యవసాయ కేంద్రం మరియు సే ట్రీస్ సంస్థల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టారు. నీటి కొరతతో బాధపడుతున్న రైతుల పొలాల్లోకి ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి మొక్కలకు అవసరమైన నీటి సరఫరా అందిస్తున్నారు. ఈ చర్య రైతుల మొక్కల పరిరక్షణకు, పచ్చదనం స్థిరంగా కొనసాగేందుకు, మరియు సమర్థవంతమైన అగ్రో ఫారెస్ట్రీ అభివృద్ధికి దోహదపడుతోంది. సుస్థిర వ్యవసాయ కేంద్రం మరియు సే ట్రీస్ సంస్థల మధ్య సమన్వయం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతంగా అమలవుతోంది. ఈ కార్యక్రమంలో ప్రత్యూష శ్యామల సిఆర్పి కె. వి.రమణ మరియు గ్రామ రైతులు ఉన్నారు.

## బాసంవారి పల్లిలో టిడిపి కార్యకర్త మృతి.

.... నివాళులర్పించి రూ, 5 వేల సాయం అందించిన తెలుగుదేశం నాయకులు.



**నల్ల మాడ ఏప్రిల్ 17 సీమ వార్త** :నల్లమడ మండలం బాసం వారి పల్లికి చెందిన టిడిపి కార్యకర్త గంగాద్రమ్మ మృతి(50) చెందారు, ఆమెకు భర్త బోడెప్ప, కుమారుడు, కుమార్తె కలరు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు గంగాత్రమ్మ మృతదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు, ఆమె భర్త బోడెప్పను పరామర్శించి పార్టీ ఉంటుందని, ధైర్యంగా ఉండాలని వారు తెలిపారు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేర 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి,ఎస్ డి రాజు, సలాం ఖాన్, మంజూ రెడ్డి, అరవింద్ బాబు,ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి, అబ్బాస్ ఖాన్, బాబావలి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు




**మడకశిర ఏప్రిల్ 17 సీమ వార్త:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రాజకీయ శిక్షణా తరగతులకు హాజరైన ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తో సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.

## నవోదయ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

- హ్యుందాయ్ మొబైల్స్ కంపెనీ రూ.41.15 లక్షల భారీ బడ్జెట్ తో విద్యార్థు లకు సౌకర్యాలు

లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 16 :




జవహర్ నవోదయ విద్యాలయ లేపాక్షి ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఎంతోమంది పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తోంది. నవోదయ విద్యాలయాలకు హ్యుందాయ్ మొబైల్స్ కంపెనీ రూ.41.15 లక్షల భారీ బడ్జెట్ తో విద్యార్థు లకు అనేక సౌక ర్యాలు కల్పించారు. నవోదయ విద్యాలయంలో కంప్యూటర్లు 20, ప్రింటర్లు 3, చపాతి మేకింగ్ మిషన్ 1, ఇడ్లీ మేకింగ్ మిషన్ యూనిట్ 1, సీసీ కెమెరాలు 20, స్టడీ చైర్స్ 506, క్లాస్ రూమ్ లో ఇంటరా క్టివ్ ప్యానెల్ 05 కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ కి అందజేయడం జరిగింది. ఈ భారీ సహాయం అందడంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, పూర్వపు కలెక్టర్ టీఎస్ చేతన్ కృషి కారణంగానే విద్యార్థులకు ఈ సౌకర్యాలు కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. కృషి చేసిన కలెక్టర్ శ్యాంప్రసాద్ కి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే యాజమా న్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇందులో భాగస్వామ్యులైన ఇండియా మొద్యుల్ లిమిటెడ్, యంగ్ ఎప్లాంగ్ డెక్ మేనేజింగ్ డైరెక్టర్, మిన్ హో హుహ్ వర్గ హుడ్, సింధుజ గిన సి ఎస్ ఆర్ ఇన్చార్జ్లకు సైతం ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్టులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపండి

-మొదటిపేజీ తరువాయి

అన్ని విధాలుగా అండగా ఉంటామని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు ఎప్పుడూ జిల్లా యంత్రాంగం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని జర్నలిస్టులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు ఇటువంటి కార్యక్రమం జర్నలిస్టులకు నిర్వహించడం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి కృషి అభినందనీయమని అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు రవికాంత్ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు తమ సంస్థ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని వచ్చే వారం పరీక్షలు ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని రవికాంత్ రమణ అన్నారు సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను రవికాంత్ రమణాను జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతులమీదుగా జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ జర్నలిస్టులను అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆజాద్ ఫోటోగ్రాఫర్ మారుతి మల్లికార్జున రాము బాలు వేణుగోపాల్ శ్రీనివాస్ రెడ్డి సాయి మురళి ప్రకాష్ కృష్ణబాబు శ్రీనివాసులు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి నారాయణ కు....కదిరి బలిజ సంఘం ఆహ్వానం.

**.... నూతన కృష్ణదేవరాల విగ్రహ ప్రారంభోత్సవ వేడుకలకు రావాలని పిలుపు.**

**.... పాల్గొన్న.. గవ్వల శ్రీనివాసులు, పాల్యం సుధాకర్, రమేష్ బాబు.**





తనకల్లు ఏప్రిల్ 17 సీమ వార్త.

ఆంధ్రప్రదేశ్ సిఆర్డిఎఫ్ అమరావతి లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు నారాయణ ని కలిసిన కదిరి నియోజకవర్గ కూటమి నాయకులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ , గవ్వల శ్రీనివాసులు, కొట్టే అశ్వత్ కుమార్, మరియు రియాల్టర్ పాల్యం సుధాకర్, కదిరి పట్టణ బలిజ సంఘం అధ్యక్షులు చింతకుంట రమేష్ బాబు ,తదితర నాయకులు మరియు కదిరి నియోజకవర్గ బలిజ సంఘం నాయకులు కలిసి కదిరి పట్టణంలో శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగింది. అలాగే శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి యొక్క తీర్థప్రసాదాలు అందజేసి చిత్రపటాన్ని అందజేయడం జరిగింది.

## ఇసుక కాసు కై... చిత్రావతిని చిత్రవద చేస్తారా..!!

**.... 200 మంది రైతుల ఫిల్టర్ బోర్ల లో నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి.**

**.... ఇసుకాసురులకు అడ్డుకట్ట వేయకపోతే... తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం.**

**.....ఇసుక అక్రమ రవాణా ప్రాంతాన్ని పరిశీలించిన... సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య.**






గోరంట్ల ఏప్రిల్ 17 సీమ వార్త.

గోరంట్ల మండలం బుదిలి పంచాయతీ రామన్న పల్లి, గ్రామంలో చిత్రావతి ఏరు లో ఇసుక అక్రముగా తోలుతున్న కూటమి నాయకులు దీన్ని పరిశీలనంగా వచ్చిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి , వేమయ్య యాదవ్ మాట్లాడుతూ చిత్రావతి ఏరు ఇరువైపులా దాదాపు బూదిలి పంచాయతీ ఏరియాలో 200 మంది రైతులు దీని ఆధారంగా చిన్న చిన్న ఫిల్టర్ బోర్లు 20 అడుగులు లోతులో బోర్లు బిగించుకొని పంటలు పెట్టుకొని జీవనాధారంగా బతుకుతున్నారు అక్రమంగా ఇసుక తోలుడం వల్ల భూగర్భ జలాలు ఎండిపోయి నీళ్లు రాకుండా పంటలు ఎండిపోయి రైతులు చాలా ఇబ్బందిగా ఆవేదనంగా పడుతున్నారు ఈ అక్రమ ఇసుక అధికారులు చర్యలు తీసుకోకపోతే రైతులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి సోమందేపల్లి మండల కార్యదర్శి రాజగోపాల్ గోరంట్ల మండల కార్యదర్శి నర్సంపల్లి ఆంజనేయులు సహాయ కార్యదర్శి, నర్సంపల్లి కిష్టప్ప గోరంట్ల మనోహర, రైతులు జి మల్లికార్జున డి రామాంజనేయులు, బి శ్రీరాములు రామాంజనేయులు హరినాథ్ జి శ్రీనివాసులు జి ఆదినారాయణ జి నాగరాజులు జి శేఖర్ జి మూర్తి శివప్ప కే బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనం మధ్య "జరిపిటి"కీ జేజేలు.





**.....రాష్ట్ర కార్యదర్శిలు గా ఎంపికైన జరిపిటి నరసింహులు కు గణ సన్మానం.**

**......జరిపిటి నరసింహులును ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు.**

నల్ల మాడ ఏప్రిల్ 17 సీను వార్త.

నల్లమాడ మండల కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన ఎల్ఐసి నరసింహులు ఉ జరిపిటి నరసింహులును నల్లమాడ తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కన్వీనర్ మైలె శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది అనే దానికి నిదర్శనం సాధారణ కార్యకర్తగా పనిచేస్తూ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిపిటి నరసింహులు మంచి మనిషి అని పార్టీ కోసం నిరంతరం కష్టపడతారని జోనల్ ఇన్చార్జిగా పనిచేశారని నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సుందర రెడ్డి చొరవతో రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల నల్లమాడ తెలుగుదేశం నాయకులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలె శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుట్ల రవీంద్ర, డైరెక్టర్లు వై గంగులప్ప నాయుడు, నాగే నాయక్. ఎక్స్ డైరెక్టర్ ఎన్ నరసింహులు, మంజూ రెడ్డి, అరవింద్ బాబు, ఎం రామచంద్ర, చిదంబ రెడ్డి, బాబావాలి, రమణారెడ్డి, శ్రీరాములు, వలం ఈశ్వరయ్య, మంజునాథ్ రెడ్డి, ఎక్స్ ఆర్మీ రహిమాన్, డీలర్లు ఎం శంకర్, వై నరసింహులు, ప్రభాకర్, గంగులప్ప తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ఎన్ ఎం డి సి మైనింగ్ కార్మికుల ప్రతిఘటన




**బళ్లారి, ఏప్రిల్ 17 సీమవార్త:** జిల్లాలోని సందూరు తాలూకా ఎన్ఎండిసి కుమారస్వామి గనుల్లో పనిచేసే కార్మికులందరి పనులను యథావిధిగా కొనసాగించేలా చూడాలని డిమాండ్ చేస్తూ, ఏఐయూటియుసి ఆధ్వర్యంలో 'యునైటెడ్ మైన్ వర్కర్స్ యూనియన్' కార్యకర్తలు ఎన్ ఎం డి సి కార్యాలయం ఎదుట ప్రతిఘటన చేపట్టారు. ఈ సందర్భంగా సమర్పించిన వినతిపత్రాన్ని డీజీఎం వేలు వసంతన్ స్వీకరించారు.

ఈ సందర్భంగా మైన్ వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఏఐయు టి యు సి జిల్లా అధ్యక్షుడు అయిన ఎ. దేవదాస్ ఇలా అన్నారు. ఎన్ ఎం డి సి కుమారస్వామి గనిలో వందలాది మంది కాంట్రాక్టు కార్మికులు గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. కుమారస్వామి గనిలో పనిచేస్తున్న 'రాకెటెక్' సంస్థ యొక్క కాంట్రాక్టు గడువు మార్చి 31, 2026 నాటికి ముగిసింది, ఆ స్థానంలో కొత్త టెండర్‌ను 'విఘ్నేష్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్' సంస్థకు కేటాయించారు. కొన్నేళ్లుగా ఇక్కడ 500 మందికి పైగా కార్మికులు పనిచేసేవారు, ప్రస్తుతం వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. గనుల అసలు యాజమాన్య సంస్థ ఎన్ఎండిసి కొత్త కాంట్రాక్టు సంస్థ అయిన 'విఘ్నేష్ కంపెనీ' ఈ రెండు సంస్థలూ కార్మికులందరికీ పనులు కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ దిశగా ఎటువంటి స్పష్టమైన చర్యలూ తీసుకోలేదని ఆరోపించారు. ఇంతకుముందే, 'సంయుక్త గని కార్మిక సంఘం' తరపున ఎన్ఎండిసి మరియు విఘ్నేష్ కంపెనీలకు వినతిపత్రాలు పంపాము, అలాగే వ్యక్తిగతంగా కూడా విజ్ఞప్తి చేశాము. అయినప్పటికీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటివరకు మమ్మల్ని చర్చలకు ఆహ్వానించలేదు. అంతేకాకుండా, గతంలో ఇక్కడ పనిచేయని కొత్త కార్మికులను నియమించుకుంటున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి; ఇది కార్మికులలో ఆందోళనను మరింత పెంచింది. కాబట్టి, ప్రస్తుత పరిస్థితుల్లో మేము నిరసన తెలపడం అనివార్యమైంది.గతంలో ఇక్కడ పనిచేసిన కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతపై పనులు కల్పించాలి. ఒకవేళ అలా జరగకపోతే, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి కార్మికులందరూ సిద్ధంగా ఉండాలి." డాక్టర్ ప్రమోద్. యునైటెడ్ మైన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, "కార్మికులు తమ కఠోర శ్రమతో ఎన్ ఎం డి సి వంటి భారీ సంస్థను నిర్మించి, అభివృద్ధి చేశారు. కాంట్రాక్టు మారినప్పటికీ, సంస్థ అదే కార్మికులను విధుల్లో కొనసాగిస్తూ వచ్చింది. ఇప్పటికీ కూడా, ఎన్ ఎం డి సి ఇదే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవాలంటే, వారు ఐకమత్యాన్ని కాపాడుకోవాలి; ఈ క్రమంలో పోరాటం అనివార్యం," అని అన్నారు.

విజ్ఞాపన పత్రాన్ని స్వీకరించిన డీజీఎం వేలు వసంతన్, కార్మికులందరినీ విధుల్లోకి తీసుకునే విషయమై ఎన్ఎండిసి, కాంట్రాక్టు సంస్థ, యూనియన్ నాయకుల సమక్షంలో ఏప్రిల్ 20న ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. 'రాక్ టెక్' సంస్థ కింద పనిచేసిన మొత్తం 500 మంది కార్మికులకు సంబంధించిన వివిధ వివరాలతో కూడిన జాబితాను వెంటనే అందజేయాలని ఆయన వారిని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐయుటియుసి నాయకులు సురేష్, కిరణ్ కుమార్; సంయుక్త గని కార్మిక సంఘం నాయకులు అంబరీష్, బాబు, కృష్ణప్ప, తిమ్మన్న, బసవరాజ్, అమీనుద్దీన్, అయూబ్, చిదానంద, పరశు రామ తదితరులు పాల్గొన్నారు.

# నాటక కళా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిన గొప్ప నటుడు బళ్ళారి రాఘవ

బళ్లారి, ఏప్రిల్ 17 సీమవార్త:



రాఘవ స్మారక సంఘం ఆధ్వర్యంలో, రాఘవ కళామందిరంలో బళ్ళారి రాఘవ 80వ వార్షిక స్మారక కార్యక్రమం దీప ప్రజ్వలన మరియు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించడంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బళ్ళారి రాఘవ గురించి ప్రసంగించిన సంస్థ కార్యనిర్వాహక సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు శ్రీ ఎన్. బసవరాజు, బాల్య విద్యకు మరియు నాటక రంగానికి రాఘవ చేసిన సేవలను స్మరించుకున్నారు. నాటక రంగంలో స్త్రీ పాత్రలను స్త్రీలే పోషించాలని రాఘవ ఆకాంక్షించారని ఆయన పేర్కొన్నారు. నాటకాలు సమాజంలో పరివర్తన తీసుకురావాలని రాఘవ బలంగా విశ్వసించారు. ప్రముఖ న్యాయవాది అయిన రాఘవ, 'కొండే' నాటక వేదికపై కన్నడ, తెలుగు, తమిళం, హిందీ మరియు ఆంగ్లం అనే ఐదు భాషల్లో నాటక ప్రదర్శనలు ఇచ్చారు. మహాత్మా గాంధీ, సరోజినీ నాయుడు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి ప్రముఖులు రాఘవ నాటకాలను ఎంతగానో ప్రశంసించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇటువంటి నటుడు బళ్ళారి రాఘవ పేరుతో కర్ణాటక ప్రభుత్వం ఒక పురస్కారాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను గౌరవ కార్యదర్శి శ్రీ ఎన్. ప్రకాష్ నిర్వహించారు. శ్రీమతి కొలచలం సంధ్య ప్రార్థన గీతం ఆలపించగా, శ్రీ పి.ఎం. నటరాజ్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు కె. చన్నప్ప, అధ్యక్షులు కె. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బనపూర్ రమేష్ గౌడ, చెల్లా అమరేంద్రనాథ్ చౌదరి, జి.ఆర్. వెంకటేశాలు, కె. పొంపనగౌడ, బసవరాజు, సురేంద్ర బాబు, పి. శ్రీనివాసలు, కృష్ణ, శేషారెడ్డి, రమణప్ప భజంత్రి తదితర ప్రముఖులు మరియు కళాకారులు పాల్గొన్నారు. అనంతరం, రంగలోక గ్రామీణాభివృద్ధి సంస్థ (మసరి నెలకుదురి) బృందం వారు, బి.ఎం. ప్రభు (మరియమ్మనహళ్లి) రచన మరియు దర్శకత్వంలో రూపొందించిన కన్నడ నాటకం 'రైతర ధ్వని' (రైతుల ధ్వని) అనే సామాజిక నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఎంతగానో అలరించారు.

# GANAREL



# సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజున రక్తదాన యజ్ఞం

--మెగా రక్తదానంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

--రక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యం

-- స్టైయిన్ లెస్ స్టీల్ కూల్ వాటర్ బాటిల్ బహుమతి

-- నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి యువ నేత ధర్మ తేజ

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 17 సీమ వార్త





రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో స్వీకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్, బసవతారకం ఆరోగ్య సంస్థలకు అందజేసి ఎందరో ప్రాణాపాయంలో ఉన్న రోగులకు పునర్జన్మ నిచ్చే సంకల్పంతో రక్తదాన యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పత్రిక ప్రకటనల ద్వారా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా లక్ష్యాన్ని అధిగమించేందుకు కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే సురేంద్రబాబు మేనల్లుడు టిడిపి యువ నేత ధర్మతేజ మరో ముందడుగు వేసి నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామపంచాయతీలను పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ క్యాడర్ను అప్రమత్తం చేసి, ప్రజల్లో రక్తదానమనే సేవా భావాన్ని చైతన్యవంతం చేసి ఎక్కువ సంఖ్యలో రక్తదాతలను సమీకరించేందుకు సాగిస్తున్న కుషి అందరినీ ఆకట్టు కుంటోంది. అంతేకాకుండా రక్తదానం చేసిన వారికి టిడిపి ఆధ్వర్యంలో రూ.3లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతేకా కుండా స్టీల్ కూల్ వాటర్ బాటిల్ బహుమతిగా కూడా అందజేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రెండు వేలకు పైగా రక్త ప్యాకెట్లు సేకరించి చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే అంతర్జాతీయ అవార్డు కూడా అందుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని మరింత గొప్పగా విజయవంతం చేసి గతం కంటే ఎక్కువగా రక్తాన్ని సేకరించి సమాజానికి అందించాలని చేస్తున్న కృషి నియోజక వర్గంలో చర్చనియాంశం అవుతోంది. ఈ బృహత్ కార్యక్రమంలో ఆయా మండలాల కన్వీనర్లు, తెలుగు యువత నాయకులు ధర్మతేజ సాగిస్తున్న రక్తదాన యజ్ఞంలో తాము సైతం అంటూ పాల్గొంటున్నారు. ఈ యజ్ఞం విజయవంతం కావాలని పార్టీ క్యాడర్ అంతా ఎదురుచూస్తోంది.

# చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం





- మహిళా రిజర్వేషన్ బిల్లు బిజెపి ద్వారా లభించిన అమూల్య కానుక.

- బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి శారదమ్మ.

ధర్మవరం ఏప్రియల్ 17, సీమ వార్త:

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారి శక్తి వందన్ అధినియమ్' ఒక చరిత్రాత్మక మలుపు అని బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి శారదమ్మ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. అయితే, జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల ప్రాతినిధ్యం చట్టసభల్లో మాత్రం దశాబ్దాలుగా నామమాత్రంగానే ఉండిపోయింది. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రయాణం ఒక సుదీర్ఘ పోరాటం. దాదాపు 27 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఇది చట్టంగా మారిందన్నారు. ఈ అసమానతను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మహిళా రిజర్వేషన్ బిల్లు భారత రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మారుస్తుంది అని, ఎక్కడ మహిళలు పూజించబడతారో.. అక్కడ దేవతలు కొలువై ఉంటారు' అన్న సూక్తిని అక్షరాలా అమలు చేసింది బిజెపి పార్టీ అని పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్పూర్తినిచ్చిన ఎన్నో విప్లవాత్మక మార్పులు దశాబ్దాల క్రితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదలయ్యాయి. నేడు పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందనున్న తరుణంలో, తెలుగు నేలపై మహిళల కోసం జరిగిన ఎన్నో విప్లవాత్మక మార్పులు దేశానికే దిశానిర్దేశం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, వనగొంది విజయలక్ష్మి,, జోనల్ ఇంచార్జ్ చంద్రకళ, స్టేట్ సెక్రటరీ కోటి సుధా, మహిళా అధ్యక్షురాలు నాగరత్నమ్మ, మహిళ ఉపాధ్యక్షురాలు మంజుల బాయ్, బిజెపి మహిళ నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి, విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ యూనివర్సిటీలో... సెంటర్ ఫర్ ఫ్యూచర్ టెక్ కు నాంది.







... రేపటి భవిష్యత్తును ఈరోజే ఆవిష్కరించండి కార్యక్రమాలు.

.... పాల్గొన్న... ఇండియన్ స్టార్టప్ ఫౌండేషన్ చైర్మన్ చౌదరి, ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్.

గోరంట్ల ఏప్రిల్ 17 సీమ వార్త.

వర్ధమాన సాంకేతికతలలో ఆవిష్కరణ, పరిశోధన మరియు వ్యవస్థాపకతను వేగవంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఒక మార్గదర్శక కార్యక్రమమైన సెంటర్ ఫర్ ఫ్యూచర్ టెక్ (జఖీ)ను బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ విజయవంతంగా ప్రారంభించింది. "రేపటిని ఆవిష్కరించండి. ఈరోజే." అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు చెందిన ప్రముఖ నాయకులు హాజరయ్యారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీస్ మరియు రోబోటిక్స్ వంటి అధునాతన రంగాలలో ఇంటరాక్టివ్ గ్యాలరీలు, కన్వర్జెన్స్ ల్యాబ్‌లు, మూన్‌షాట్ ఫ్యాక్టరీ భావనలు మరియు ప్రత్యక్ష ప్రదర్శనలతో సహా, జఖీ యొక్క దార్శనికతను ప్రదర్శించే ఒక లీనమయ్యే అనుభవ యాత్రతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాతీయ గీతాలాపన జరిగింది. అనంతరం ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్ ప్రారంభోపన్యాసం చేస్తూ, ఆవిష్కరణల ఆధారిత ప్రతిభను పెంపొందించడానికి మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి తమ సంస్థ కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు.

సి.ఎఫ్.టి. సీఈఓ అయిన శ్రీకాంత్ కె. అరిమనిత్య, ఆలోచనా విధాన పరివర్తన, మూన్‌షాట్ ఆవిష్కరణ, మరియు కన్వర్జెన్స్-ఆధారిత పరిశోధనా ప్రయోగశాలలపై దృష్టి సారిస్తూ, ఈ కేంద్రం యొక్క వ్యూహాత్మక దార్శనికతను మరియు నిర్మాణాన్ని వివరించారు. సి.ఎఫ్.టి. సైంటిఫిక్ చైర్ అయిన డాక్టర్ అశుతోష్ శర్మ, డీప్-టెక్ పరిశోధన మరియు అంతర్-విభాగ సహకారం యొక్క భవిష్యత్తుపై తన అంతర్దృష్టులను పంచుకున్నారు.యాక్సెంచర్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అయిన శ్రీనివాస శేఖర్ జోస్యుల, టెక్నాలజీ మరియు సంస్థల పరివర్తన భవిష్యత్తుపై ఒక కీలకోపన్యాసం ఇచ్చారు. తెలివైన సంస్థలను తీర్చిదిద్దడంలో ఏఐ (ూ×), ఆటోమేషన్, మరియు మానవ వనరుల పాత్రను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ స్టార్టప్ ఫౌండేషన్ (×ూఖీ) ప్రెసిడెంట్ అయిన జె. ఎ. చౌదరి కీలకోపన్యాసం ఇచ్చారు. ఆయన భారతదేశపు డీప్-టెక్ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై విలువైన దృక్కోణాలను అందించారు. ఆలోచన దశ నుండి యూనికార్న్‌ల వరకు సాగే ప్రయాణాన్ని, మరియు వెంచర్ నిర్మాణంలో సంస్థాగత మద్దతు పాత్రను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామ్ మాధవ్ చేసిన ఒక అద్భుతమైన కీలకోపన్యాసంలో, 2047 నాటికి భారతదేశం 50 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే దార్శనికతను ఆయన వివరించారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో డీప్-టెక్ ఆవిష్కరణలు మరియు స్టార్టప్ ఎకోసిస్టమ్‌ల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో "అసాధారణ వృద్ధికి మానసిక దృక్పథం" అనే అంశంపై ఒక మాస్టర్‌క్లాస్‌తో పాటు, నెట్‌వర్కింగ్ సెషన్‌లు, ప్రత్యక్ష నమూనాలు మరియు స్టార్టప్ ప్రదర్శనలతో కూడిన టెక్నాలజీ పాడ్‌ల ప్రత్యక్ష సందర్శనలు కూడా భాగంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలోని ఒక ముఖ్యమైన విశేషం, వెంచర్ క్రియేషన్‌పై జరిగిన ×ూఖీ జూనికార్న్ ప్యానెల్ చర్చ. ఇందులో పూండ్ల సిద్ధార్థ్ రెడ్డి (సీఈఓ -- ఐఎస్ఎఫ్ ు జూనికార్న్), శ్రీ అశ్విన్ -- డబ్ల్యూఎంజి, డా. శోభా శుక్లా (ఐఐటి బొంబాయి ు ఐఎన్ఎస్ఏ సభ్యురాలు), డా. కాన్‌స్టాన్స్ వాన్ హార్న్ (డైరెక్టర్, ఇంటర్నేషనల్ అఫైర్స్), శ్రేయా శంకర్ (వ్యవస్థాపకురాలు, సితారా అక్క ు ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత), చన్నప్ప నాయుడు (వ్యవస్థాపకురాలు ు సీఈఓ, మేరాఈవెంట్స్), మరియు భరత్ జటంగి (సీఓఓ, పేస్‌విజ్డమ్) తదితరులు పాల్గొన్నారు. ఈ చర్చ నిధులు, విస్తరణ, మార్గదర్శకత్వం, మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల వెంచర్లను నిర్మించడంపై కేంద్రీకరించబడింది.భవిష్యత్ కార్యవిధానంపై జరిగిన మరో ప్యానెల్ చర్చలో హరి రామసుబ్రమణియన్ (ఐబిఎం), నచికేత ఆచార్య (మెటా), డా. తారామణి సి నాగయ్య, డా. ఇంజనీర్ ఐఆర్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. హేరు సువాయో, దీక్షా అవస్థి, ముఖేష్, అభిలాష్ కుంబ్లే, మరియు రోహిత్ అడ్లఖా, ూ×-ఆధారిత పరివర్తన, ఉద్భవిస్తున్న పాత్రలు, మరియు భారీస్థాయి నైపుణ్యాభివృద్ధి యొక్క ఆవశ్యకతపై విద్యా మరియు పారిశ్రామిక రంగాల నుండి తమ దృక్కోణాలను పంచుకున్నారు.ముగింపు సభకు చైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా అధ్యక్షత వహించారు. ఇందులో పాల్గొన్న సి. తేజ్ భట్ (సీఈఓ -- టెక్సనీర్; కేపీఎంజీ, కాగ్నిజెంట్ ు ఈవై లలో మాజీ భాగస్వామి), విక్రమ్ ఎలాంగో (సీటీఓ, యూఎస్ఏ నావిగేట్ ల్యాబ్), డా. సందీప్ సింగ్ కౌరా (నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సలహాదారు), మరియు సబరీష్ గురుసుబ్రమణియన్ (సీటీఓ, విర్యా అటానమస్ టెక్నాలజీస్) తమ కీలక ఆలోచనలను మరియు భవిష్యత్ కార్యాచరణను పంచుకున్నారు.ప్రో వైస్ ఛాన్సలర్ డా. నాగజ్యోతి కోరిపెల్ల వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఆమె ప్రముఖులందరికీ మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు స్టార్టప్‌లను ఏకీకృతం చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల, ఆవిష్కరణలతో నడిచే భవిష్యత్తును నిర్మించడంలో భాగంగా, భారతదేశపు డీప్-టెక్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా సెంటర్ ఫర్ ఫ్యూచర్ టెక్ ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

## విధి నిర్వహణలోని గుండెపోటుతో మృతి చెందిన అటెండర్

-- కళ్యాణదుర్గం తహసిల్దార్ కార్యాలయంలో ఘటన

-- మృతురాలు అనంతపురం నివాసి

కళ్యాణదుర్గం ఏప్రిల్ 17 సీమవార్త





కళ్యాణదుర్గం పట్టణములోని తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న లక్ష్మీ నరసమ్మ (47) విధి నిర్వహణలోనే గుండెపోటుకు గురై మరణించిన విషాద సంఘటన చోటు చేసుకుంది. గుండెపోటుకు గురైన లక్ష్మీనరసమను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. తహసిల్దార్ భాస్కర్ రెవెన్యూ సిబ్బంది తిప్పేస్వామి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన లక్ష్మీనరసింహ భౌతిక కాయాన్ని పరిశీలించి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. మృతురాలు లక్ష్మీనరసమ్మ ప్రతిరోజు అనంతపురం నుండి విధుల కోసం కళ్యాణదుర్గం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చేదని సిబ్బంది తెలిపారు. ఎంతో హుషారుగా పనిచేసే అటెండర్ శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో గుండెపోటుకు గురైనట్లు పేర్కొంటున్నారు. మృతురాలికి భర్త మరణించగా ఒక కొడుకు మరో కూతురును పోషించుకుంటూ లక్ష్మీ నరసమ్మ కుటుంబ బాధ్యతలను నిర్వహించేది అన్నారు. తల్లి తండ్రి ఇద్దరు మరణించడంతో ఆ ఇద్దరూ అనాథలుగా మారినట్లు ఆవేదనలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకా 15 సంవత్సరాలు సర్వీసు ఉండగానే తల్లి మరణించడం పట్ల ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. స్థానిక తాసిల్దార్ సిబ్బంది సంతాపాన్ని ప్రకటించారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించండి.



పెనుకొండ ఏప్రిల్ 17 సీమ వార్త.:

ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలని మలేరియా అధికారి డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు .శుక్రవారం పట్టణంలోని డిప్యూటి డీఎంఅండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో తమకు కేటాయించిన సచివాలయాలు లో కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు తదితర జ్వరాలు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో ప్రజలకు సూచించాలన్నార్న?ఇంటింటికి తిరిగి జ్వర కేసులు కనుగొనాలని తెలియజేశారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమ లార్వాలు వృద్ధి చెందకుండా గ్రామాలలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు ఎండ తాకడికి వెళ్లకుండా ఉదయం మరియు సాయంత్రాల వేళల్లో పనిచేసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. చల్లని ప్రదేశాలలో ఉండాలని మాంసాహారం తగ్గించి సాత్వికమైన ఆహారం తీసుకోవాలని ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మీనాయక్, ఎంపీహెచ్వో వెంకటేష్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, ఆరోగ్య కార్యకర్తలు ధనంజయ రెడ్డి, జనార్దన్ రెడ్డి,కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి





టి సుండుపల్లె ఏప్రిల్ 17 సీమ వార్త

మండలపరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఫ్రై డే డ్రై డే సందర్భంగా జిల్ల మలేరియా అధికారి డాక్టర్ మనోరమ మరియు ఎపిదామలాజిస్ట్ ఖాజామొద్దీన్ తనిఖీ చేసి పీహెచ్ సి నందు రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ తనిఖీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రతి శుక్రవారం ఇంటి లోని నీటి పాత్రలు శుభ్రంగా కడిగి అర పెట్టి మరల నీటిని నింపాలని, ఇంటి పరిసరాలు శుభ్రం గా ఉంచుకోవాలని, తద్వారా దోమలు పెరగవని,ప్రతి ఒక్కరు దోమతేరాలు వాడాలని రాత్రి పూట వేపాకు వేసుకోవాలని, ఇంటి దగ్గర ఉన్న పని రాని టయర్లు, టెంకాయ చిప్పలు, లేకుండా చూసుకోవాలని,కూలర్ లు సుబ్రపరచుకోవాలని, ఇలా చేయడం వలన మలేరియా డెంగీ, చికెన్ గున్యా జ్వరాలు నివారించవచ్చునని చెప్పారుతెలియజేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శేఖర్ రెడ్డి,డాక్టర్ రూబీనా ఎంపీఇ హెచ్ ఒ వీరనారాయణ స్టాఫ్ నర్స్ అనూష, హేమ, సాల్మహాన్ హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ పాల్గొన్నారు.